www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

యాదాద్రి భువనగిరి | బుధవారం 12, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 175 | పేజీలు: 08 | వెల: 5/




## ఢిల్లీ పేలుడు ఘటనపై ఇజ్రాయిల్ బాసట

- అవసరమైన సాయం చేస్తామన్న ప్రధాని నెతన్యాహు

న్యూఢిల్లీ,నవంబర్12(వార్త వేదిక సూర్య): ఢిల్లీ కారు బాంబ్ బ్లాస్ట్ దేశాన్ని మరోసారి కలవరపెట్టిన సందర్భంగా ఇజ్రాయిల్ భారత్‌కు మద్దతు తెలిపింది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ఈ ఘటనపై స్పందించారు. బాధిత కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేశారు. ' మా ప్రియమైన

మిగతా 2లో..

## బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి

స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు జరగాలి

అప్పుడే స్వదేశానికి వచ్చే విషయం ఆలోచిస్తా

మాజీ ప్రధాని షేక్ హసీనా వెల్లడి

న్యూఢిల్లీ,నవంబర్12(వార్త వేదిక సూర్య): ప్రస్తుతం బంగ్లాలో అధికారంలో ఉన్న యూనస్ నేతత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ.. భారత్‌తో ఆ దేశ సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా

మిగతా 2లో..



## ఎగ్జిట్ పోల్స్‌పై విశ్వాసం లేదు

- బీహార్‌లో మాకే అధికారం ఖాయం
- మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్

పాట్నా,నవంబర్12(వార్త వేదిక సూర్య): బీహార్‌లో తమ కూటమిదే అధికారమని, ఎగ్జిట్ పోల్స్‌ను తాము నమ్మడం లేదని మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్ స్పష్టం చేశారు. మంగళవారంతో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. మంగళవారం సాయంత్రానికే ఎన్‌డిఎ కూటమి గెలుస్తుందని

మిగతా 2లో..







## కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

- ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చలు
- అధికారులతో సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్ష

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): కాళేశ్వరం పునరుద్ధరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసర్తతు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు,

మిగతా 2లో..



## కాళేశ్వరంపై విచారణ జనవరికి వాయిదా

హైదరాబాద్,నవంబర్12(వార్త వేదిక సూర్య): కాళేశ్వరం కమిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు

మిగతా 2లో..




- మేడారంలో పనులను పర్యవేక్షించిన మంత్రులు
- భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తి
- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కొండ సురేఖ

## అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

ములుగు జిల్లా, నవంబర్ 12, (వార్త వేదిక సూర్య): శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. బుదవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 11 గంటల 30 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్

మిగతా 2లో..



## వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

- రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్
- రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు
- రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష

హైదరాబాద్,నవంబర్12(వార్త వేదిక సూర్య): వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్



టీమ్స్,రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాధికారుల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా నిరంతరం ఉండేలా ఎలాన్ ఆఫ్ యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు. అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు

మిగతా 2లో..

## మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది

- మంత్రి పదవి కోసం తానెప్పుడూ అడగలేదు
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టీకరణ

హైదరాబాద్,నవంబర్12(వార్త వేదిక సూర్య): సీఎం రేవంత్ రెడ్డి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టతనిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాను చాలా సంతోషంగా ఉన్నానని, మంత్రి పదవి కావాలని తాను ఎక్కడ అడగడం లేదని కూడా ఆయన వివరణ ఇచ్చారు. ' పార్టీలో నేను ఆర్గనైజషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటపడటం లేదు. నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తిగా సహకారం అందిస్తున్నారు. నాకు, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'. అని మహేష్ గౌడ్ చెప్పారు. తెలంగాణలో కూడా ఓటు చోరీ

మిగతా 2లో..



# ఇది ఉగ్రదాడే...


## దోషులను విడిచిపెట్టం.. కేంద్ర కేబినెట్


దేశవ్యతిరేక శక్తులు పక్కా ప్రణాళికతో ఈ ఘోరానికి పాల్పడ్డాయి..

దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ తీర్మానం

న్యూఢిల్లీ, నవంబర్12(వార్త వేదిక సూర్య): లాల్‌ఖిలా వద్ద కారు బాంబు పేలుడును కేంద్ర ప్రభుత్వం దారుణమైన ఉగ్రవాద చర్యగా అభివర్ణించింది. దేశవ్యతిరేక శక్తులు పక్కాప్రణాళిక ప్రకారం ఈ ఘాతుకానికి పాల్పడ్డాయని మండిపడింది. ఈ కేసును వేగంగా దర్యాప్తు చేసి.. ఈ ఘోరానికి కారకులైనవారిని, వారి వెనుక ఉన్నవారిని చట్టం ముందుకు వీలైనంత త్వరగా తీసుకురావాలని దర్యాప్తు సంస్థలను ఆదేశించింది. ప్రభుత్వంలోని అత్యున్నతవర్గాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటాయని స్పష్టం చేసింది. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో బుధవారం ఇక్కడ సమావేశమైన కేంద్ర క్యాబినెట్.. ఎంతోమంది

మిగతా 2లో..





## హైదరాబాద్‌లో పోలీసుల తనిఖీలు

- రద్దీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సోదాలు

హైదరాబాద్, నవంబర్12(వార్త వేదిక సూర్య): దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు పేలుడు ఘటనతో దేశవ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. బుధవారం దేశంలోని ఐదు ప్రధాన నగరాల్లోని ఎయిర్ పోర్టులను పేల్చి వేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. ఆ జాబితాలో హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ సైతం ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. అందులో భాగంగా బస్ స్టాప్‌లు, దేవాలయాలు, షాపింగ్ మాల్స్‌లో తనిఖీలు చేపట్టారు. రద్దీ ప్రాంతాల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇక బాలా నగర్ పీఎస్ పరిధిలోని పలు షాపింగ్ మాల్స్, టెంపుల్స్, బస్ స్టాప్‌లలోనూ పోలీసులు తనిఖీలు చేపట్టారు. అలాగే పబ్లిక్ ప్లేసెస్ వద్ద బాంబ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీంతో రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రద్దీ వేళ.. ఈ సోదాల కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మిగతా 2లో..



## ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

న్యూఢిల్లీ,నవంబర్12(వార్త వేదిక సూర్య): ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన

మిగతా 2లో..

## దర్యాప్తు ముమ్మరం

- కనిపించకుండా పోయిన కశ్మీర్ డాక్టర్
- డా. నిసార్ ఉల్ హసన్ కోసం ముమ్మర గాలింపు

న్యూఢిల్లీ,నవంబర్12(వార్త వేదిక సూర్య): ఢిల్లీ పేలుళ్ల అనంతరం ఓ కశ్మీరీ డాక్టర్ కనిపించకుండా పోవడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు డా. నిసార్ ఉల్ హసన్‌ను 2023లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం డిస్మిస్ చేసింది. అయితే, ఢిల్లీ పేలుళ్ల ఘటన


మిగతా 2లో..



## బెట్టింగ్ యాప్‌ల కేసు

- సిఐడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్
- బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని ఆదేశం

హైదరాబాద్,నవంబర్12(వార్త వేదిక సూర్య): బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కేసులో సీఐడీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే హీరో విజయ్ దేవర కొండను విచారించిన సీఐడీ.. బుధవారం మరో నటుడు ప్రకాశ్ రాజ్ ను ప్రశ్నించింది. ప్రకాశ్ రాజ్ రెండోసారి బెట్టింగ్ యాప్స్ కేసులో సీఐడీ ముందుకు విచారణకు వచ్చాడు. ఇందులో సీఐడీ అనేక ప్రశ్నలు వేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కంటెంట్ ఎలా వచ్చింది, డబ్బులు ఎవరు ఇచ్చారు, ఎలా ఇచ్చారు, వాటిని ఏం చేశారు అనే




మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## కందూర్‌లో మహాపడి పూజలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**కాటేదాన్ నుండి శబరిమల దిశగా 32 మంది స్వాముల పవిత్ర యాత్ర**

మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవపల్లి డివిజన్ కాటేదాన్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి 32 మంది అయ్యప్ప స్వాములు శబరిమల వైపు పాదయాత్రగా భక్తి ఉత్సాహంతో బయలుదేరారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కందూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వేముల వెంకటేష్ నారికేల గురుస్వామి ఆధ్వర్యంలో 18వ మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పాదయాత్ర స్వాములకు శుభాకాంక్షలు తెలుపుతూ, హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో యాత్ర సఫలమవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వినయ్ గురుస్వామి, ప్రశాంత్ గురుస్వామి, నర్సిరెడ్డి గురుస్వామి, రమేష్ రెడ్డి గురుస్వామి, కొండలు గురుస్వామి, వెంకటేష్ గురుస్వామి, అఖిల్, తేజ, భరత్, మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల మేకలకు నట్టల మందులు పంపిణీ చేయాలి : జిఎంపిఎస్

వలిగొండ, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య): వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో గొర్రెల మేకల సమస్యలపై స్థానిక ప్రాథమిక పశువైద్యశాల అధికారి వై.రేఖకు జిఎమ్ పీస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు నారి వెంకటేష్ లు మాట్లాడుతూ గ్రామంలో గొర్రె,మేకలకు నట్టల మందులు ప్రభుత్వము ఇవ్వక మూడు సంవత్సరాలు గడుస్తుందని గొర్రెలకు మేకలకు మందులు అందక కాపరులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని




వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా గొర్రెల మేకలకు మూతి వాపు టీకాలు గొర్రెల మందల వద్దకు వెళ్లి టీకాలు ఇవ్వాలని ,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల కాపరులకు 5000 పింఛన్లు ఇవ్వాలని గ్రామ సొసైటీ కి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ గ్రామ కమిటీ సభ్యులు కుందారపు రమేష్ నారి రామనరసయ్య, కవిడే మల్లయ్య, కుందారపు నరసింహ, కొమ్ము యాదయ్య, నారి జంగయ్య, ఐలయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డా.రేఖ బోయలపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకులు వట్టేపల్లి సందీప్

జూబ్లీహిల్స్, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య): గుండాల మండల బ్రాహ్మణ పల్లి గ్రామ యువ నాయకులు వట్టేపల్లి సందీప్ బుధవారం నాడు జూబ్లీహిల్స్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు డా!! రేఖ బోయలపల్లి ని తన ఆఫీస్ లో కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా సందీప్ మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా క్షేత్రంలో మరెన్నో పదవులు దక్కించు కొని ఉన్నత శిఖరాలను చేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నని తెలిపారు.



## ధాన్యం కొనుగోలు వేగవంతం

**- సింగిల్ విండో సి.ఈ.ఓ వరలక్ష్మి**

మోత్కూరు, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య): మోత్కూరు వ్యవసాయ మార్కెట్ లో సింగిల్ విండో ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. గత వారం రోజుల నుంచి వర్షాలు తగ్గుముఖం పట్టడంతో రైతులకు కొంతమేర ఊరట కలిగించింది. సింగిల్ విండో ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన 6 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వందమంది రైతుల వద్ద 6 వేల క్వింటాళ్ల (దొడ్డు రకం ) 15 వేల బస్తాల ధాన్యం కోనుగోలు చేసినట్లు సింగిల్ విండో సీఈవో వరలక్ష్మీ చెప్పారు.. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆరుగురు రైతుల నుండి 280 క్వింటాళ్ల ధాన్యం (700 బస్తాలు) కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బంది కాకుండా ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.





## పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

**- ఆర్టిఐ కమిషనర్ అయోధ్య రెడ్డి**

యాదాద్రి భువనగిరి, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య): సమాచార హక్కు చట్టం ఆర్టిఐ -2005ను పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులు, సహాయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర సమాచార కమిషనర్ పోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం పై రాష్ట్ర సమాచార కమిషనర్ల ఆధ్వర్యంలో పీఐవో, అపిలెట్ అధికారులకు చట్టం పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో సమాచార కమిషనర్లు దేశాల భూపాల్, పి.వి శ్రీనివాస్ రావు,శ్రీమతి. మోసినా పర్వీన్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , డి.సి.పి అక్షాంక్ష్ యాదవ్, ఏసిపి రాహుల్ రెడ్డి లతో కలిసి ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా RTI కమిషనర్ అయోధ్య రెడ్డి మాట్లాడుతూ.... సమాచార హక్కు చట్టం కింద సమాచారం అడిగిన వాళ్లను దోషిగా చూడాలని లేదన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం అడిగిన సమాచారం తప్పకుండా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి ఒక్కరికి సమాచార హక్కు చట్టం ప్రకారం అడిగే హక్కు ఉందన్నారు. పాలనలో పారదర్శకత కోసమే 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో 41బి చార్ట్ ను తప్పని సరిగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించి ఏమీ లేని విధంగా చెయ్యాలనే ఉద్దేశంతో జిల్లాలో పర్యటిస్తున్నామని 15 జిల్లాలో పర్యటించి అప్పటికప్పుడే పరిష్కారం అయ్యే విధంగా చేస్తున్నామన్నారు .6(1) కింద దరఖాసు దారుడు కోరిన సమాచారం అందించాలని, ప్రతి కార్యాలయంలో పిఐఓ, ఏపీఐఓ లు దరఖాస్తులు స్వీకరించి నిర్ణీత సమయంలో సమాచారం అందించాలని అధికారులు RTI చట్టం-2005పై అందరికీ సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని లక్ష్యంగా ఆర్టిఏ కమిషన్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు. పీఐవో అధికారులు ప్రజలకు సమయానికి, పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు. RTI దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా, చట్టంలో ఉన్న సమయపరిమితి లోపల సమాధానమివ్వాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాల నుండి ఆర్టిఐ కేసులో పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాల పర్యటనలు చేపట్టడం జరుగుతుందన్నారు.

పారదర్శకమైన పాలన కోసం చట్టం ఉపయోగపడాలని, ప్రజలు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా వినియోగించుకోవాలన్నారు. అధికారులు చట్టం పట్ల భయం విడనాడి నిర్భయంగా యాక్ట్ ప్రకారం అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందజేయాలని. ఆర్టిఐ చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు 4-1బి, సిటిజన్ చార్టర్ ను పక్కాగా అమలు చేస్తే సమస్యలు తగ్గుతాయి అన్నారు. ప్రభుత్వ శాఖలు పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని, జిల్లాస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులకు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లు దేశాల భూపాల్, అధికారులకు ఆర్టిఐ యాక్ట్ పై దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టం రెండు వైపులా పదునైన చట్టమని అన్నారు.

రాష్ట్ర సమాచార కమిషన్ పర్వీన్ మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టాల్లో 6 చాప్టర్లు, 31 సెక్షన్లు ఉన్నాయన్నారు. సెక్షన్ల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పి .ఐ.ఓ , ఏ.పి.ఐ.ఓ లకు క్షుణ్ణంగా వివరించారు.

జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ... సమాచార హక్కు చట్టం నిజాయితీగా , పారదర్శకంగా , నిక్పక్షికంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కమిషన్ పని చేస్తుందన్నారు.సమాచార కోరిన వ్యక్తికి నిర్దేశిత వ్యవధిలో కాకుండా ముందుగానే సమాచారం అందించాలన్నారు.ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లాలోని అందరూ పీఐవో అధికారులు యాక్ట్ నిబంధనల ప్రకారం సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

అనంతరం కమిషనర్లను శాలువ, మెమొంటోలతో కలెక్టర్ సత్కరించారు. సమావేశ అనంతరం పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, ఆర్డిఓ కృష్ణా రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,వివిధ శాఖల పిఐఓ లు, ఏ . పి.ఐ.ఓ లు, అప్పిలెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో వెలుగులు నింపుదాం: వివాహం కాదు, అభివృద్ధి కావాలి

**- సీడీపీఓ కవిత, ఏఎస్ఐ మహాలక్ష్మి**

మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో రాజేంద్రనగర్ జూనియర్ కాలేజీలో చైల్డ్ మ్యారేజ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ బుధవారం నిర్వహించడం జరిగింది. చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ రంగారెడ్డి జిల్లా కార్యక్రమం లో భాగంగా నవంబర్ 1 నుండి 30 వరకు బాల్యవివాహం చేసుకోవడం వలన జరిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలు, మరియు బాలికల విద్య యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ కవిత, రాజేంద్రనగర్ ఏఎస్ఐ మహాలక్ష్మి, వార్డు ఆఫీసర్, జిహెచ్ఎంసీ కమ్యూనిటీ ఆఫీసర్, కాలేజ్ ప్రిన్సిపాల్ సుధారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమ, మరియు అంగన్వాడీ టీచర్లు హాజారు అయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు బాల్యవివాహాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించి, “బాల్యం అంటే చదువు, ఆటలు, అభివృద్ధి వివాహం కాదు” అనే సందేశాన్ని అందించారు. సీడీపీఓ కవిత మాట్లాడుతూ, బాల్య వివాహం వల్ల ఆరోగ్య సమస్యలు, విద్యా లోపం, మానసిక ఒత్తిడి వంటి అనేక నష్టాలు కలుగుతాయని వివరించారు.




- ఏఎస్ఐ మహాలక్ష్మి మాట్లాడుతూ, బాల్య వివాహం చట్టరీత్యా నేరం అని, ఇటువంటి సంఘటనలు జరిగితే షీ టీమ్, పోలీస్ లేదా 1098 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. - విద్యార్థులకు మంచి భవిష్యత్తు కోసం విద్యను ప్రాధాన్యతగా తీసుకోవాలని, చెడు అలవాట్లను దూరంగా పెట్టాలని సూచించారు. కార్యక్రమం చివర్లో, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉంటామని, బాలికల విద్య, భద్రత, భవిష్యత్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

## మూడు రోజులుగా అంధకారంలో అడ్డగూడూరు కెజిబివి

**పట్టించుకొని జిల్లా విద్యాశాఖ అధికారులు**

**స్పందించని అధికారులపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్**

అడ్డగూడూర్, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య): ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం కాంచనపల్లి గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో గత మూడు రోజులుగా కరెంటు లేక వాటర్ రాకుండా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి ఎస్ఓ గారితో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి



కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యుత్ సౌకర్యం లేకుండా విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే డీఈవో గారికి ఎంఈఓ గారికి ఫోన్లో మాట్లాడడానికి ప్రయత్నం చేస్తే ఎత్తకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారి పైన కలెక్టర్ గారి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎస్ఓ గారు లోపటికి వెళ్లడానికి పర్మిషన్ ఇవ్వలేదని ఇప్పటివరకు తాత్కాలికంగా కరెంట్ పనులు పూర్తి జరిగాయని ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ జిల్లా నాయకులు తరుణ్ మండల నాయకులు చేరుకు నాని సాయి బన్నీ తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో మరణించిన ముగ్గురు కుమార్తెల కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేసిన మొయినాబాద్ మండల గౌడ సంఘం సభ్యులు

మొయినాబాద్ మున్సిపాలిటీ, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య): మొయినాబాద్ మున్సిపాలిటీ మండల గౌడ సంఘం తరపున గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రేనట్ల మల్లేష్ గౌడ్ అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు సిద్ధంతి నరసింహాగౌడ్ బసవపురం అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో పెర్కంపల్లి గ్రామానికి చెందిన ఎల్లయ్య గౌడ్ గారి ముగ్గురు కుమార్తెలు రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి తెలిసిందే వారి కుటుంబ సభ్యులను కలిసిన సంఘ సభ్యులు పరామర్శించడం జరిగింది వారి సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన గ్రామాలు చిలుకూరు, ఎంకేపల్లి, నక్కలపల్లి, చాకలి గూడెం, సురంగల్, హిమాయత్ నగర్, గౌడ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 43000 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు



ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

ఈ కార్యక్రమంలో, చిలుకూరు గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షుడు సుభాష్ గౌడ్ 15000, ఎనకపల్లి అధ్యక్షుడు 10,000, నక్కలపల్లి, గౌడ సంఘం 5000, చాకలి గూడెం రేనట్ల దర్శన్ గౌడ్ గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి 10,000, సురంగల అశోక్ గౌడ్ రెండు 2000, హిమాయత్ నగర్ రాజు గౌడ్, వెయ్యి రూపాయలు మొత్తం 43 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

## కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్





**చౌటుప్పల్, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య):** కేంద్రం సహకారంతో తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని ప్రాజెక్టులు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు మాజీ ఎంపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. బుధవారం ఢిల్లీలో కేంద్రమంత్రి ప్రహ్లోద జోషిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అవసరమని, ప్రాంతీయ అభివృద్ధి రవాణా సదుపాయాలు కేంద్ర నిధుల వినియోగం వంటి అంశాలపై దృష్టి సారించినట్టు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యమని, కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే పనులు వేగవంతం అవుతాయని అన్నారు. కేంద్ర మంత్రి స్పందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి తగిన మద్దతు అందించేందుకు కేంద్ర నుండి సహాయ అందుతుందని హామీ ఇచ్చారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

**సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ**



**చండూరు,నవంబర్ 12 (వార్త వేదిక సూర్య):** అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని, జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జర్నలిస్టు మరణిస్తే వారి కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా లక్ష రూపాయలు మాత్రమే అని అవి కూడా కొంతమందికి మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని, వారి కుటుంబాలకు పది లక్షలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి భార్యలకు నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# సుపరిపాలనలో మహిళల పాత్ర చాలా ముఖ్యం

**- ఎన్జీవో ఎస్ఇఎస్ సంస్థ డైరెక్టర్**

**యాదాద్రి, మోత్కూరు, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య):** పరిపాలన అభివృద్ధిలో మహిళల పాత్ర అనే అంశంపై గ్రామంలోని మహిళలకు మరియు గ్రామ పెద్దలకు హైదరాబాద్ బోస్కో సేవా కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. బుధవారం మండలంలో మండల సమాఖ్య కార్యాలయం నందు జరిగిన అవగాహన కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ సోడా బత్తిన అంబేద్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర ఎదుర్కొన్న సమస్యలను తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ పరిపాలన అభివృద్ధిలో మహిళలు కూడా పురుషులతో సమానంగా పరిపాలనలో గ్రామాన్ని అభివృద్ధి పరచాలన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని వి లీడ్ రెండు మండలాల ఇన్చార్జిలు నీడ్ ఎన్జీవో డైరెక్టర్ శ్రీశైలం గారు మరియు ఎస్ ఈ ఎస్ సంస్థ సోమన్న సహాయంతో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ వి లీడ్ స్టేట్ కోఆర్డినేటర్




ఏ.శిరీష, నీడ్ ఎన్జీవో డైరెక్టర్ శ్రీశైలం, వి. సోమన్న రాయిపల్లి, సర్వేపల్లి, తిమ్మాపురం, మహబూబ్ పేట, వంగపల్లి, చిన్న కందుకూరు, గ్రామాల పురుషులు, పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకై


# నేడు బీసీల ధర్మ పోరాట దీక్షలు..




**మోత్కూరు, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య):** బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లలను పెంచి చట్టబద్ధత కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర పిలుపుమేరకు నేడు మోత్కూరు శ్రీకాంత్ చారి చౌరస్తా వద్ద బీసీల ధర్మ పోరాట దీక్షలు చేపడుతున్నట్టు మండల బీసీ జేఏసీ నాయకులు తెలిపారు. బుధవారం నాడు స్థానిక గ్రంథాలయంలో బీసీ. జెఎసి సన్నాహాకా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు బిసి జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీల ధర్మ పోరాట దీక్షలు సమాజంలో ఉన్న వివిధ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి బీసీ వర్గానికి రిజర్వేషన్లు కల్పించకపోవడం అధర్మమని అందుకే బీసీల రిజర్వేషన్ల తమ వాటా కోసం ఈ నెల 13న ధర్మ పోరాట దీక్షలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ దీక్షలను పార్టీలకతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు పోచం సోమయ్య అవిశెట్టి ఆవిల్లిమల్లు బయ్యని పిచ్చయ్య, ఎడ్ల నరేష్, బోయిని ఉప్పలయ్య గనగాని నర్సింహ్మా దామరోజు సత్యనారాయణ చారి, బయ్యని రాజు, మరాఠి అంజయ్య అన్నందాసు విద్యాసాగర్, బొమ్మగాని ఉపేందర్, సి.హెచ్. కొమరయ్య సజ్జన మనోహర్, బాబు చారి తదితరులు పాల్గొన్నారు.






## బాలల హక్కుల పరిరక్షణకై

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- సీఐ వెంకటేశ్వర్లు**

**మోత్కూరు, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య):** బాలల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా స్థానిక తెలంగాణ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో "ఈనాడు, స్కోప్ స్వచ్ఛంద సంస్థ బాలలపై జరుగుతున్న చట్టాలపై బుధవారం నాడు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి.ఐ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలలు తన చిన్నతనం నుంచే విద్యపై దృష్టి పెట్టి ఒక ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని కోరారు. బాలలను ఎవరైనా ఇబ్బందులు పెట్టినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం మండల విద్యాశాఖధికారి తీపి రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బాలల హక్కులు పరిరక్షింపబడాలంటే బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలన్నారు.బాల్య వివాహాలు నిర్మూలించుటకు డ్రాప్ అవుట్ శాతాన్ని తగ్గించాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తర్వాత చూపాలన్నారు. ఆపాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎన్ వెంకటస్వామి అధ్యక్షతన వహించారు.ఈ సమావేశంలో స్కోప్ స్వచ్ఛంధ సంస్థ కోఆర్డినేటర్ వి. సోమ నర్సయ్య మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య,, జిల్లా లీగల్ సెల్ ప్రతినిధి కే శ్రీశైలం పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## అయ్యప్ప స్వాములకు శబరిమలై యాత్రకి

# ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

**- టిఎస్సివి రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది నర్రి స్వామి**



**చౌటుప్పల్, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రవ్యాప్తంగా సామాజిక చైతన్య లక్ష్యంగా సామాజిక న్యాయమే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయుచునే ఎన్నో సేవా కార్యక్రమాలు చేయుచున్న తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ సిద్ధిపేటలోని జిల్లా పర్యటనలో భాగంగా అయ్యప్ప దేవాలయంలో మాట్లాడుతూ శబరిమలై అయ్యప్ప స్వాములకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత సదుపాయాలని కల్పించాలని ఉచిత రవాణా వసతులను ఏర్పాటు చేయాలని శబరిమలై కొండపైకి వెళ్ళేటప్పుడు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నామని తెలియజేశారు. న్యాయవాదులకు రక్షణ చట్టాల కోసం ఉద్యమిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట కోర్టు మాజీ అధ్యక్షుడు దేవునూరి రవీందర్, పునేందర్,అయ్యప్ప స్వాములు, మణికంఠ స్వామి, అన్నదాన ప్రభువు గాపేరుగాంచిన లింగా రెడ్డి స్వామి, మల్లేష్ స్వామి, గ్యార రవి, తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు మరమ్మతులు పనులను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

**మోత్కూరు, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో చెరువు కట్ట ప్రాంతంలో ఇటీవల భారీ వర్షాలకు కృంగిన రోడ్డును వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేసి ప్రజలకు ఇబ్బందులు కాకుండా చర్యలు చేపట్టాలని టీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బందెల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నాడు ఈ మేరకు టీ. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మోత్కూరు. రాజన్న గూడెం గ్రామాల మధ్య గత మూడేళ్ళ క్రితం 5.80 ( 5కోట్ల 80వేలు) రహదారి కి నిధులు మంజూరైనప్పటికీ ఆ రోడ్డు మరమ్మతులు నేటికీ పూర్తి కాకపోవడంతో రోడ్లపై గుంతలు ఏర్పడి తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ రోడ్ల మరమ్మతులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకపోగా ఆయన సానుకూలంగా స్పందించి తగు చర్యలు చేపడతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# బోయలపల్లి రేఖా గౌడ్ జన్మదిన తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య):** మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోయలపల్లి రేఖా గౌడ్ సందర్భంగా బుధవారం నాడు హైదరాబాద్‌లోని యూసఫ్ గూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



ఆమెను పట్టణ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు బీసు భాషా గౌడ్, మంటిపల్లి సందీప్, బాబార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**- ఎస్సై డి.నాగరాజు**


**రామన్నపేట, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని శోభనాద్రిపురం గ్రామా శివారులో ఉన్న మూసి వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం తో రామన్నపేట పోలీసు వారు గస్తీ నిర్వహించారు.శోభనాద్రిపురం గ్రామా శివారులో




రెండు ఇసుక లోడు తో ఉన్న ట్రాక్టర్ లను పట్టుకున్నారు. వారు శోభనాద్రపురం గ్రామానికి చెందిన పాల నరేష్ తండ్రి ముత్యాలు, ముక్కముల నరసింహ తండ్రి ఆగయ్య అని పోలీసులు తెలిపారు. ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఏవరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మూసి వాగు నుండి ఇసుకను తరలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామన్నపేట ఎస్సై డి నాగరాజు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు: నవంబర్ 12 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం సుదర్శాపురం గ్రామంలో ఇటీవల అకాలమృతి చెందిన ఆ గ్రామ మాజీ వార్డు సభ్యులు గంగాపురం సోమక్క"ను బుధవారం నాడు వర్రే రాఘవులు (వి.ఆర్.) ఫౌండేషన్ సభ్యులు పరామర్శించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆ ఫౌండేషన్ కన్వీనర్ వర్రె



హరిప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్. ఫౌండేషన్ సభ్యులు, , గ్రామస్తులు సుంకరి సోమయ్య లగ్గాని యాదయ్య దొండ సోమన్న దొండ భిక్షమయ్య బత్తిని నర్సింహ్మా, గొట్టే యాదయ్య, తీగల చంద్రయ్య, ఉయ్యాల అంజయ్య, కుంచం వెంకన్న ,బెజగం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## శ్రీ శ్రీ శ్రీ శబరి అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

దేవరకొండ, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): గురువారం సాయంత్రం 6గంటలకు పీఏ పల్లి మండల కేంద్రంలో గాంధీ చౌరస్తాలో ఉన్నటువంటి పార్కు స్థలంలో శ్రీశ్రీశ్రీ శబరిగిరి అయ్యప్ప స్వామి మహా పడిపూజ 108 కలశములతో స్వామివారికి అభిషేకం. మరియు ఆంజనేయస్వామి పూజ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా జరుగుచున్నవి కావున మద్దిమడుగు ఆంజనేయస్వామి దీక్షపరులు మరియు అయ్యప్ప స్వామి దీక్షపరులు మరియు శివ స్వాములు భవాని స్వాములు శ్రీ వెంకటేశ్వర దీక్షా స్వాములు అందరూ కూడా విచ్చేసి ఈ యొక్క మహా పూజ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా శివయ్య చారి తెలిపారు.

## ఏషోబిన్ని పరామర్శించిన మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్


దేవరకొండ, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): డిండి మండలం గోనకోల్ కు గ్రామానికి చెందిన ఏషోబ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రగ్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రగ్య హాస్పిటల్‌లో ఏషోబిన్ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆయన సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సంబరాలలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక

దేవరకొండ, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): చెకుముకి సంబరాల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లిలో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పదవ తరగతి విద్యార్థిని గుణ్ణ నరం





శివాని,, 9వ తరగతి విద్యార్థిని షేక్ సోని.. 8వ తరగతి విద్యార్థిని నేలపట్ల శ్రీ వింధ్య మండల స్థాయి నుండి జిల్లా ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రాబోయే పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ కొండమల్లేపల్లి నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్ రెడ్డి కట్ల భోయిన శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉజ్జిని భారతమ్మ మృతి బాధాకరం

-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): చింతపల్లి మండలం గడియగౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని భారతమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం గడియగౌరారం గ్రామంలో భారతమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శ



చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.భారతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట ఉజ్జిని రఘు రావు,ఉజ్జిని నరేందర్ రావు, ఖలీద్, గిరి ,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డిపై పోలీస్ కేసు

హైదరాబాద్, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ మధురానగర్ పీఎస్‌లో పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం ఎన్నికల సందర్భంగా యూసుఫ్ గూడ వద్ద కౌశిక్ రెడ్డి హల్చల్ చేశారు. తన అనుచరులతో కలిసి మహమ్మద్ ఫంక్షన్ హాల్లోకి కౌశిక్ రెడ్డి దూసుకెళ్లారు. పోలీసులు వద్దని చెప్పినా వినకుండా కౌశిక్ రెడ్డి లోపలికి నెట్టుకెళ్లారు. దీంతో ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారంటూ కౌశిక్ పై కేసు నమోదయింది. బ్రేక్ పాస్‌తో పాటు న్యూసెన్స్ కేసును కూడా మధురానగర్ పోలీసులు నమోదు చేశారు.

# అవకాశం, అధికారం, ఆత్మగౌరవం మా విధానం...

## నల్లగొండలో కవిత "జాగృతి జనం బాట" : మాజీ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

నల్లగొండ,నవంబర్ 12(వార్త వేదిక సూర్య): మాజీ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జాగృతి జనం బాట కార్యక్రమం నల్లగొండ కు చేరుకుంది. ముందుగా నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఒక్కో బెడ్ మీద ఇద్దరు పేషెంట్లను, పిల్లలను పడుకోబెట్టారు. డాక్టర్లు, నర్సుల ఓపికకు చేతులెత్తి నమస్కరిస్తున్నా. సౌకర్యాలు లేకపోయినా వారు పనిచేస్తున్నారు. కానీ రాజకీయ నాయకులుగా మనం ఫెయిల్ అవుతున్నాం.

హాస్పిటల్ డెవలప్ మెంట్ అథారిటీ అని ఒకటి ఉంటుంది. రోజు వారీ అవసరాలకు ఇక్కడి హాస్పిటల్ లక్షా 20 వేల ఖర్చు ఉంటుంది. హాస్పిటల్ డెవలప్ మెంట్ అథారిటీ వద్ద డబ్బులు లేవు. సూపరిండెంట్ వద్ద పెట్టి క్యాష్ లేదు. ప్రతిదానికి పైకి లేఖ రాస్తూ డబ్బులు రావాలంటే జరగాల్సి న డ్యామేజ్ అప్పటికే జరిగిపోతుంది. పిడియాట్రిక్ విభాగంలో ఓ బిడ్డ పరిస్థితి దయనీయంగా ఉంది. ఎంఆర్ఐ లేకపోవటంతో డాక్టర్లు కూడా ఆచేతన స్థితిలో ఉండ పోయారు. నీలోఫర్ హాస్పిటల్‌కు వెళ్లాల్సిన పరిస్థితి. తల్లితండ్రుల వద్ద రూపాయి లేదు. మా జాగృతి తరఫున వారిని నీలోఫర్‌కు పంపించే ఏర్పాటు చేశాం. కానీ ఎంతమందికి ఈ పరిస్థితి. ప్రభుత్వపరంగా సిస్టమ్ ఛేంజ్ కావాలి.

ఇవి రాజకీయాలు ఎంత మాత్రం కావు. లాస్ట్ ఇయర్‌లో రాజకీయాలు చేద్దాం. ప్రభుత్వ హాస్పిటల్ లో ఎపిడ్యూరెల్ లేని పరిస్థితి ఉందన్నారు. బిడ్డలను కన్నా వారికి నొప్పి లేకుండా ఈ మందు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఆ మందు లేకపోవటంతో ఇంకా ఆటవిక కాలం మాదిరిగా మహిళలు ప్రసవ వేదన పడుతున్నారు. వారు బిడ్డలను కనేటప్పుడు పడే వేదన మరో జన్మ ఎత్తినట్లుగా ఉంటుంది. ఈ విషయంలో నేను మహిళలకు క్షమాపణ చెబుతున్నా. గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు నాకు కూడా ఎపిడ్యూరెల్ హాస్పిటల్‌లో ఉంచాలన్న ఆలోచన రాలేదు. హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహా జెంటిల్ మెన్. మిడియా ద్వారా ఆయనకు రిక్వెస్ట్ చేస్తున్నా. కచ్చితంగా హాస్పిటల్ లో ఎపిడ్యూరెల్ ఉంచాలని కోరుతున్నా. మీ ద్వారానైనా ఒక మంచి మార్పు రావాలని విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. ఇవ్వాళ మేము హాస్పిటల్‌కు పోతాం అనగానే జిల్లా మంత్రి కూడా హాస్పిటల్ విజిట్ కార్యక్రమం పెట్టుకున్నారంట. మేము వెళ్లే వరకు కూడా ఆయన హాస్పిటల్ విజిట్ చేయాలన్న ఆలోచన ఎందుకు రాలేదో ? ఆయన వెళ్లిన తర్వాతనైనా హాస్పిటల్ లో ఏమైనా మార్పులు వస్తాయో చూడాలి






అన్నారు.

ఎంతో మంది ఆడబిడ్డలు జీతాలు రాక ఇబ్బంది పడుతున్నారు..

నల్గొండ ప్రభుత్వాస్పత్రిలోపనిచేస్తున్న శానిటేషన్, వాచ్ మెన్, సెక్యూరిటీ, ధోబీలు, పేషెంట్ కేర్ సిబ్బంది గత ఐదు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని సిబ్బంది కవితకు వినతి పత్రం అందజేశారు.

అనంతరం ఆమె మీడియా తో మాట్లాడుతూ..వాళ్లకు నెలకు 16 వేలు రావాల్సి ఉంటే ఏజెన్సీలు డబ్బులు కట్ చేసుకొని 11 వేలు మాత్రమే ఇస్తున్నాయి. అవి కూడా నాలుగు నెలల నుంచి ఆరు నెలల మధ్యలో ఇస్తున్నారు. మొన్న వరంగల్ లో, ఇప్పుడు ఇక్కడ కూడా అదే సమస్య ఉంది. వాళ్లకు పీఎఫ్ కూడా ఇస్తున్నారో లేదో తెలియని పరిస్థితి ఉంది. ప్రజలకు మంచి సేవలు ఉండాలంటే హాస్పిటల్ స్టాఫ్ కు మంచి సౌలత్ లు ఉండాలే అన్నారు. వాళ్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. రెగ్యులరైజ్ కూడా చేయాలి.

ఎంతో మంది ఆడబిడ్డలు జీతాలు రాక ఇబ్బంది పడుతున్నారు. జిల్లా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్న శ్రద్ధ తీసుకోని వారి సమస్య పరిష్కరించాలని కోరారు.

### వెంకట్ రెడ్డి అన్న నాతో ఏం పంచాయితీ ఉంది ??

తన పర్యటన సందర్భంగా నల్లగొండలో జాగృతి శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. మా పిల్లలు ఉత్సాహంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకుంటే కోమటి రెడ్డి అన్నకు ఇంతా ఓర్వలేని తనమా? ఆయనేదో పెద్ద మంత్రి అనుకున్నా. కానీ ఇలా స్థాయి దిగజార్చుకుంటారని అనుకోలేదు.

ఎవరి పార్టీ వాళ్లు వాళ్ల వాయిస్ చెప్పుకుంటారు.

ప్రజా సమస్యలపై వాస్తవాలు చెబుతుంటే అంతా కడుపుమంట, ఓర్వలేని తనమా? ముందు ప్రజల సమస్యలను పరిష్కరించటంపై దృష్టి పెట్టండి అని ఫైర్ అయ్యారు.

### నల్గొండ జిల్లా అంటేనే ఎంతో చరిత్ర కలిగిన జిల్లా.

నల్గొండ జిల్లా అంటేనే ఎంతో చరిత్ర కలిగిన జిల్లా అని ఆమె అన్నారు. రాజ్యాలు, ప్రజా ఉద్యమాలు, విప్లవాత్మక ఆలోచనలు కలిగిన ప్రాంతం అని చెప్పారు ఉమ్మడి నల్గొండ జిల్లా అంటే ఒకప్పుడు బౌద్ధం, జైనం తో పాటు అద్భుతమైన ఆలోచన సరళి కలిగిన జిల్లా. ఉమ్మడి రాష్ట్రంలో మా ఇక్కడి చరిత్రను గుంటూరుకు తీసుకెళ్లారు. ఉద్యమం సమయంలో దీనిపై మేము పోరాటం చేశాం అని గుర్తు చేశారు. నాగార్జున కొండ వద్ద ఉన్న స్థూపాన్ని కూడా గుంటూరు కు తీసుకెళ్లారు. పానగల్లు లో ఉన్న ఎన్నో విగ్రహాలను అక్కడకు తీసుకెళ్లారు. తెలంగాణ వచ్చాక కూడా అవన్నీ రిటర్న్ రాలే. జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణ చరిత్ర కాపాడుకునే ప్రయత్నం జరుగుతుందని ఆమె స్పష్టం చేసారు. మేము ఇక్కడి చరిత్ర తెలుసుకునే క్రమంలో 60 వేల ఏళ్ల చరిత్ర ఈ ప్రాంతానికి ఉందని తెలిసింది. పచ్చల, ఛాయ సోమేశ్వరం ఆలయాలు ఇక్కడ ఉన్నాయి. ఇంకో పక్క సాయుధ రైతాంగ పోరాటం జరిగింది. సాయుధ రైతాంగ పోరాటం చేయని ఇళ్లు ఇక్కడ లేదు. ఆనాటి ఉద్యమ కారులు మల్లు స్వరాజ్యం ని ఇటీవలే మనం కోల్పోయాం. కానీ ఇప్పటికీ కూడా జిల్లాలో అదే చైతన్యం ఉంది. ఆలోచనపరులు, చైతన్య వంతులు కలిగిన జిల్లా ఇది. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతి నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలు తిరిగాను. హుజుర్ నగర్ లో సిమెంట్ ఫ్యాక్టరీలలో కొలువు కోసం కొట్లాట



అనే కార్యక్రమాలు చేశాం. ప్రతి మండల కేంద్రంలో బతుకమ్మ ఎత్తుకొని నేను తిరిగాను. అలాంటి ఈ జిల్లాకు ఇప్పుడు జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా వచ్చాను. నేను ఇక్కడకు ఎందుకు వచ్చానో ఈ జిల్లా ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ తెచ్చుకున్నాం. గత పదేళ్లలో చాలా విజయాలు సాధించాం. కానీ ఇంకా సాధించాల్సింది చాలా ఉంది. తెలంగాణ వచ్చాక మన నీళు మనకు వస్తాయని అందరం అనుకున్నాం. కానీ నల్గొండ జిల్లాకు కృష్ణా నీళ్లు పూర్తి స్థాయిలో వచ్చాయో లేదో అందరం ఆలోచించాలి. మాధవ రెడ్డి ప్రాజెక్ట్, కృష్ణా, మూసీ, దిండి, ఎస్ఎల్ బీసీ ప్రాజెక్ట్ లతో జిల్లాకు నీళ్లు రావాలి. మూడున్నర లక్షలు అదే విధంగా ఎస్సారెస్పీ తో కొంత కాళేశ్వరం, దేవాదుల ద్వారా కొంత నీళ్లు రావాలి. కానీ జిల్లాకు నీళు అంటే కృష్ణానది మీదనే ఎక్కువ ఆధారపడాల్సిన పరిస్థితి. మరి బీఆర్ఎస్ పదేళ్లు, కాంగ్రెస్ రెండేళ్లు పన్నెండేళ్లలో కృష్ణానది నీళ్లు తెచ్చుకున్నామా ఆలోచన పరులు ఆలోచించాలి అన్నారు. నాగార్జున సాగర్ డ్యామ్ ఇక్కడే కనబడు తుంది. కానీ చుట్టు ఉన్న ఐదు మండలాలకు నీళ్లు రావు. నెల్లికల్లు ప్రాజెక్ట్ పూర్తైతే 5 మండలాలకు నీళ్లు వస్తాయి. కానీ ఇప్పటి వరకు ఎవరు పూర్తి చేయలేదు. బీఆర్ఎస్ ను ఇదే అంశంలో విమర్శించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మరి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఎందుకు పనులు చేయటం లేదు. బీఆర్ఎస్ ఉన్నా, కాంగ్రెస్ ఉన్నా సరే సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి. అందుకే ప్రభుత్వాన్ని అడిగే వాళ్లు ఉండాలి. వారిపై ఒత్తిడి పెట్టినప్పుడే పనులు అవుతాయి.



ఇక్కడి సుంకిశాలను హైదరాబాద్ నీటి అవసరాలకు సెకండ్ అల్టర్ నేట్ అని గతంలో కేటీఆర్ గారు ప్రారంభించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రిటైనింగ్ వాల్ కొట్టుకుపోయిన పరిస్థితి. కనీసం ఆ విషయాన్నిబయటకు కూడా చెప్పలేదు. ఎంప్లాయిస్ తీసిన వీడియో ద్వారా ఆ విషయం బయటకు తెలిసింది. దీంతో ఆగమేఘాల మీద అధికారులను తీసేశారు. ఎంక్వైరీ వేశామన్నారు. విచారణ కమిటీ కాంట్రాక్ట్ సంస్థను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సూచించింది. కానీ కాంట్రాక్టర్‌ను ఏమీ చేయలే. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి గారు ఒక్క మాట అనలే.

ఇక మేఘాతో సీఎం ఫెవికల్ బంధం తెలిసింది. ఆయన ఒక్క మాట మాట్లాడలేదు. ఇలాగే ఎన్ని ఏళ్లు పనులు చేసుకుంటూ పోతారు. కిష్టరాయినిపల్లె, నెల్లికల్ ప్రాంతాల్లో భూసేకరణ చేసిన 17 ఏళ్లు అవుతోంది. భూమి ఇచ్చిన వారి పరిస్థితి దయనీయంగా ఉంది. వారి కుటుంబంలో వారికి ఉద్యోగం ఇస్తామని ఇవ్వలేదు.

నిర్వాసితులకు భూమి లేదు, ఉద్యోగం లేని పరిస్థితి.

బంగారు తెలంగాణ అంటే మారాల్సింది పేదల జీవన పరిస్థితులు. కృష్ణా నది నీళ్లు తేవటంలో సీఎం ఇలాగే అలసత్వం వహిస్తే...నిర్వాసితులతో కలిసి ఆయన ఇంటి ముందు ధర్నా చేస్తాం. నిర్వాసితుల బాధ వర్ణనాతీతంగా ఉంది. ఏడ్చేందుకు కన్నీళ్లు కూడా లేనంత దయనీయంగా ఉంది వాళ్ల పరిస్థితి.

నిన్న దేవరకొండలో వెల్ఫేర్ స్కూల్‌కు వెళ్లాం.

బీఆర్ఎస్ హయాంలోనే ఆ స్కూల్‌కు 5 ఎకరాలు కేటాయిస్తే రెండు ఎకరాలు కబ్జా అయ్యింది. పడుకునే చోటనే పిల్లలు చదువుకునే పరిస్థితి ఉంది. బీఆర్ఎస్ ను ఇవే అంశాలపై తిట్టి తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ స్కూల్స్, వెల్ఫేర్ హాస్టల్స్ ను పట్టించుకోవటం లేదు. కలెక్టర్లు వారానికి ఒకసారి సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో నిద్ర చేయాలని సీఎం చెప్పారు. ఎక్కడైనా కలెక్టర్లు ఆ మాటను పట్టించుకున్నారా? సీఎం మాట అంటే కలెక్టర్లకు లెక్క లేదు అని ఆమె అన్నారు. జిల్లాలో 13 లక్షల 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేశారు. మిర్యాలగూడ రైస్ మిల్లుల హబ్ కావటంతో సగం ధాన్యం వాళ్లే కొనే పరిస్థితి ఉంది. మిగిలినవి 6 లక్షల మెట్రిక్ టన్నులే. వాటిని ప్రభుత్వం కొనాలి.

ఇందుకోసం వెయ్యి కొనుగోలు కేంద్రాలు కావాలి. కానీ ఇప్పటి వరకు 375 కేంద్రాలు మాత్రమే తెరిచారు.

కనీసం లక్ష మెట్రిక్ టన్నులను కూడా ఇప్పటి వరకు కొనలేదు. బోనస్ తప్పించుకునేందుకే రైతుల నుంచి ధాన్యం కొంటలేరు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నా. అదే విధంగా సుంకిశాల ప్రమాదంపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలి. ఎస్ఎస్ బీసీ టన్నెల్ ప్రమాదంపై ఏం చర్యలు తీసుకున్నారో మంత్రి ప్రజలకు చెప్పాలి.

కృష్ణా నది రైట్ సైడ్ కెనాల్ మీటర్ రీడింగ్ ఏపీ చేతిలో ఉంటే...లెఫ్ట్ సైడ్ కేంద్రం ఆధీనంలో ఉంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక కేంద్రానికి మన ప్రాజెక్ట్ బాధ్యతను అప్పగించారు. ఇప్పుడు మీటర్ రీడింగ్ తెలుసుకోవాలన్న తెలుసుకోలేని పరిస్థితి. వెంటనే కోమటి రెడ్డి మీటర్ రీడింగ్ తెప్పించుకోవాలి.

లెఫ్ట్ కెనాల్ ను మన ఆధీనంలోకి తేవాలి. లేదంటే ప్రతి రీడింగ్ కు ఆంధ్రావాళ్లను అడుక్కోవాల్సిన పరిస్థితి వస్తుంది. అదే విధంగా ఎస్ ఎల్ బీసీ ఎప్పుడు పూర్తి అవుతుందో చెప్పాలి. దాని మీద ఆధారపడిన నక్కల గండి పరిస్థితి ఏంటీ ? మెథ్యా నాయక్, నక్కల గండి ప్రాంతాలను మంత్రి విజిట్ చేయాలి. దిండి పరిస్థితి అయితే చెప్పాల్సిన అవసరం లేదు. ఎవరు అధికారంలోకి వచ్చిన అదే పరిస్థితి. భూదాన్ భూముల విషయంలో అనేక విమర్శలు చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఆ భూములను రీక్లెయిమ్ చేయాలి. రెండేళ్లలో ఏం కార్యాచరణ చేశారో చెప్పాలి. మిర్యాల గూడ వద్ద దామర్లచర్ల యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఐదు యూనిట్లు నడవాలి. కానీ రెండు యూనిట్లు మాత్రమే పనిచేస్తున్నాయి. మిగతావి ఎప్పుడు పూర్తి చేస్తారు? వీర్లపాలెం వారికి ఇంటికో ఉద్యోగం అని బీఆర్ఎస్ చెప్పింది. కానీ ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వంగా కాంగ్రెస్ ఆ పని పూర్తి చేయాలి. వారికి పరిహారం కూడా ఇవ్వాలి. మిర్యాల గూడలో భారీగా రైస్ మిల్లులు ఉన్నాయి. వాళ్లంతా ఎఫ్.సి.ఐ ద్వారా వంద మెట్రిక్ టన్నుల గోడౌన్ ఉండాలని కోరుతున్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అమెరికా, ఆఫ్రికా వాళ్లను ఇక్కడి వచ్చి వ్యాపారం చేయాలని సీఎం కోరుతున్నారు అని అన్నారు. మిర్యాలగూడను కూడా అదే స్ఫూర్తితో ఇండస్ట్రీ హబ్ చేయాలి. ఇక్కడ చాలా సమస్యలను స్థానికులు చెప్పారు. మేము కమిటీలు వేసుకొని వాటి మీద పోరాటం చేస్తాం అని ఆమె స్పష్టం చేసారు.మీ ఆడబిడ్డగా నేను చెప్పేది ఒక్కటే. ఫ్రెంచ్ విప్లవం స్ఫూర్తిగా తెలంగాణ పోరాటం చేశాం. స్వేచ్ఛ, సమానత్వ, సౌభ్రాతృత్వం నినాదాలతో ఫ్రెంచ్ విప్లవ సక్సెస్ అయ్యింది. భూమి, భుక్తి, విముక్తి పేరుతో జరిగిన పోరాటం కూడా విజయ తీరాలను ముద్దాడింది.

అదే విధంగా నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెలంగాణ తెచ్చుకున్నాం. భౌగోళిక తెలంగాణ కాకుండా సామాజిక తెలంగాణ రావాలి. అందుకోసమే మా పోరాటం. అవకాశం, అధికారం, ఆత్మగౌరవం మా విధానం. సమాజంలో ఇంకా అవకాశాలు రాని వారికి అవకాశం రావాలి. తద్వారా అధికారం, ఆత్మగౌరవం దక్కాలి. మైనార్టీ, ఆడబిడ్డలు, బీసీలు ఎంత మంది ఉన్నారు ? వారిలో ఎంత మందికి అధికారం దక్కింది?

బడా వ్యాపారవేత్తల్లో ఎస్సీ, ఎస్టీలు ఎంత మంది ఉన్నారో చూడండి. అందరికీ గౌరవం దక్కాలంటే సామాజిక తెలంగాణ రావాల్సిందే. అందుకు అనేక మార్గాల్లో పోరాటం చేయాల్సి ఉంటుంది. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లోనూ రిజర్వేషన్లు రావాలి. ఎస్సీ, ఎస్టీ లకు రాజ్యాంగ బద్ధ రక్షణ ఉండటంతో కొంతమంది ఎమ్మెల్యేలు, ఎంపీలు అవుతున్నారు. కానీ కులవివక్ష లేకుండా వారికి ఆత్మగౌరవం దక్కాలి.యాదాద్రిలో ముఖ్యమంత్రి గారు పైన ఛైర్ లో కూర్చొని దళిత మంత్రులను కింద ఛైర్ కూర్చొపెట్టిన వివక్షపూరిత ఘటన మనం చూశాం.

ఎస్సీ, ఎస్టీ, మహిళలు, డబ్బులు లేని యువత పై వివక్ష ఉండకూడదు. మళ్లీ విద్యాసంస్థల్లో స్టూడెంట్ ఎలక్షన్స్ రావాలి. లేదంటే కొత్త నాయకత్వం రావటం కష్టం. కొత్త వాళ్లు రావాలంటే స్టూడెంట్ యూనియన్ ఎన్నికలు ఉండాలి. కొత్త నాయకత్వం లేకపోవటంతో ఇప్పుడున్న నాయకుల వారసులు, బంధువులే రాజకీయాల్లోకి వస్తున్నారు. నియోజికవర్గాల పునర్విభజన అయితే రాష్ట్రంలో 65 నుంచి 69 మంది ఆడబిడ్డలు చట్ట సభల్లోకి వస్తారు. గతంలో మేము లీడర్ అనే ప్రొగ్రామ్ చేశాం. ఇప్పుడు కూడా నాయకత్వానికి సంబంధించి ఆడబిడ్డలకు ట్రైయినింగ్ ఇస్తాం.జిల్లాల్లో నాయకులను తయారు చేసి వారిని ఎంపావర్ చేస్తాం. దీర్ఘకాలిక, తక్షణ సమస్యలు ఇలా రెండింటిపై పోరాటం చేసేలా మా ప్రణాళిక ఉంటుంది.

జనంబాటకు జర్నలిస్టులు, డిజిటల్ మీడియా మిత్రలు ఎంతో సహకరిస్తున్నారు. ఎక్కడికి వెళ్లిన తమ ఇంటి ఆడబిడ్డ మాదిరిగా హారతి ఇస్తూ ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. వారందరికీ నా ధన్యవాదాలు. ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తేవటమే మా



లక్ష్యం. ప్రాజెక్ట్ ల వద్ద నిర్వాసితుల పరిస్థితి దయనీయంగా ఉంది. మీ ఉమ్మడి జిల్లా మంత్రులు ప్రజల వద్దకు వెళ్లి వారి దుఃఖాన్ని చూడాలని కోరుతున్నా. తప్పు బీఆర్ఎస్ చేసినా, కాంగ్రెస్ చేసినా తప్పు తప్పే. బీఆర్ఎస్ తప్పు చేస్తేనే కాంగ్రెస్ ను గెలిపించారు. మీరు తప్పు చేస్తే వేరే వాళ్లను గెలిపిస్తారు. అందుకే ప్రభుత్వం తక్షణం ప్రజా సమస్యలపై స్పందించాలి. జూబ్లీహిల్స్ ఎన్నికలు రెఫరెండం అని సీఎం చెప్పుకున్నారు. కానీ అక్కడ ఎవరు గెలిచినా ఫరక్ పడదు. 15 రోజులు మాత్రం రాజకీయ పార్టీలకు ఎంటర్ టైన్ మెంట్ అయ్యింది.

### ప్రజల సమస్యలు వీసమెత్తు కూడా తీరవు.

జూబ్లీహిల్స్ ఎన్నికలు పూర్తవటం నాకు సంతోషంగా ఉంది. కనీసం ఇప్పుడైనా అధికారపక్షం, ప్రతిపక్షం ప్రజల సమస్యలపై దృష్టి పెడుతుంది. నల్గొండలో కనీసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదు. మరో 30 ఏళ్లలో జనాభా డబుల్ అవుతుంది. రోగాలు పెరుగుతాయి. ఇక్కడి మంత్రి గట్టిగా అడిగి పనిచేయించుకునే నాయకుడని మేము అనుకుంటున్నాం. మరి మంత్రి నల్గొండలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేయటం పై దృష్టి పెట్టాలి.

ఇక ఈ ప్రాంతంలో చాలా సమస్యలు మా దృష్టి వచ్చాయి. వాటి పరిష్కారం కోసం మా నాయకులంతా పనిచేస్తాం. ఇక పత్తి రైతు పరిస్థితి దయనీయంగా ఉంది. 20 శాతం తేమ ఉన్న సరే పత్తి కొనుగోలు చేయాలి. ఎకరానికి ఏడు క్వింటాళ్లే కొంటామన్న రూల్ తీసేయాలి. ఇప్పటికే ఈ సమస్యపై వ్యవసాయ మంత్రి, కేంద్ర మంత్రి కి లేఖ రాశాం. లెఫ్ట్ కెనాల్ ను మన ఆధీనంలోకి తేవాలి లేదంటే ప్రతి రీడింగ్ కు ఆంధ్రావాళ్లను అడుక్కోవాల్సిన పరిస్థితి వస్తుంది.

కృష్ణా నది రైట్ సైడ్ కెనాల్ మీటర్ రీడింగ్ ఏపీ చేతిలో ఉంటే లెఫ్ట్ సైడ్ కేంద్రం ఆధీనంలో ఉంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేంద్రానికి మన ప్రాజెక్ట్ బాధ్యతను అప్పగించారు ఇప్పుడు మీటర్ రీడింగ్ తెలుసుకోవాలన్న తెలుసుకోలేని పరిస్థితి వెంటనే కోమటి రెడ్డి మీటర్ రీడింగ్ తెప్పించుకోవాలి అన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## భవిత సెంటర్‌ను లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఎయిడ్ క్లినిక్ సందర్శన

మోత్కూరు, నవంబర్ 12 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మండల కేంద్రంలోని భవిత సాహిత్య విద్య, వనరుల కేంద్రంలో న్యాయ సేవా అధికార సంస్థ లీగల్ వాలంటీర్ కోక సబిత లీగల్ ఎయిడ్ క్లినిక్ ను బుధవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు కల్పించే, మౌలిక సదుపాయాల వసతులను రిసోర్స్ పర్సన్ తో చర్చించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, పెన్షన్, బ్యాంక్ అకౌంట్ లకు సంబంధించి సమస్యలను పరిష్కారం సబిత కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## పెండ్లి పాకుల రైతు వేదికలో అవగాహన సదస్సు

దేవరకొండ, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): బుధవారం రోజు రైతు సేవా సహకార సంఘం కొండ మల్లేపల్లి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతు వేదిక పెండ్లి పాకల గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించినారు కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల డాక్టర్ వేణుధర్ రెడ్డి , హార్టికల్చర్ ఆఫీసర్ రవి నాయక్ పతంజలి కంపెనీ ప్రతి నిధులు వంశి, ఎంఏ ఓ జానకి రాములు, ఏ ఈ ఓ లు సురేష్, మల్లేష్, మాధురి సహకార బ్యాంక్ ,సెక్రటరీ పల్లా




తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు అమర్ సింగ్. రాజు,గ్యార శ్రీను.రైతులు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమము లో ఆయిల్ పామ్ పంట ఎకరానికి 57 మొక్కలు నాటుకోవచ్చు వరి కంటే ఎక్కువ లాభం పొందవచ్చు.. దీనిలో మధ్యలో అంతర్పంట వేసుకోవచ్చు నాలుగు సంవత్సరాలకు పంట వస్తుంది మరియు కూరగాయలు సాగు కూడా చేసుకోవచ్చు. ఎకరానికి 12 టన్నులు వస్తుంది. తన్ను ధర 19600 వస్తుందని మరియు మొక్కకు, డ్రిప్ కూడా సబ్సిడీ వర్తిస్తుంది అని రైతులకు తెలియ చేశారు

## ప్రభుత్వ టీచర్లు,సంక్షేమ హాస్టల్స్ అధికారులు స్థానికంగా ఉండాలి

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ**

నాంపల్లి, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, సంక్షేమ హాస్టల్స్ అధికారులు ఉద్యోగం చేసే చోట స్థానికంగా ఉండాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం నాంపల్లి



మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగులు స్థానికంగా ఉండాలని ఉన్నప్పటికీ, విద్యార్థులకు అందుబాటులో లేకపోవడం వలన నష్టం జరుగుతుందని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయం దగ్గర పడుతున్న కొలది వారికి నిత్యం అందుబాటులో ఉండాల్సిన బాధ్యత టీచర్లు మరియు హాస్టల్ అధికారుల బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు విద్యార్థులకు మార్పులు ఎలా వస్తాయని అన్నారు. తప్పనిసరిగా ఉద్యోగులు స్థానికంగా ఉండాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట సంఘం నాయకులు ప్రవీణ్, యాదగిరి, మల్లికార్జున్. తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు బోయపల్లి రాములు గౌడ్‌ని మరియు బంద్దేల ఆంజనేయులు యదవ్‌ని పరామర్శించిన బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రామవత్ రావీంద్ర కుమార్ నాయక్

దేవరకొండ, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): చందంపేట మండల పరిధిలోని చిత్రియాల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోయపల్లి రాములు గౌడ్ గారి తల్లి ఇటీవలే అనారోగ్యంతొ బాధపడుతూ మరణించారు



వారిని మరియు బంద్దేల ఆంజనేయులు యదవ్ కుమారుడు మరణించిన విషయం తెలిసుకోని బిఆర్ఎస్ - నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రామవత్ రావీంద్ర కుమార్ నాయక్ వారి నివాసంనికి వెల్లి పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చందంపేట మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్ పోషాం శ్రీను సత్యం వేంకటయ్య పవన్ గౌడ్ ప్రశంత్.వీరయ్య.అంజయ్య.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





# పేద ప్రజలకు కల్యాణలక్ష్మి ఒక వరం

**మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

చౌటుప్పల్, నవంబర్ 12 (వార్తా వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని కళ్యాణం లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ లిఉబ్బు వెంకటయ్య మంజూరైన కళ్యాణం లక్ష్మి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ తాసిల్దార్ మీరా బాయి ఏఎంసి వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్ర సేనారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

# డివైఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

**డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి**

గట్టుప్పల, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్లగొండ జిల్లా 17వ మహాసభలు ఈనెల 20, 21 తేదీలలో తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభల కరపత్రాన్ని మండల నాయకులతో సభ్యులతో కలిసి డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1980 సంవత్సరంలో నవంబర్ 1, 2,3, తారీకులలో పంజాబ్ రాష్ట్రంలోని లూథియానాలో మొదటి మహాసభల్లో ఏర్పడిందని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు యువజన సమస్యల మీద, స్థానిక సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహిస్తూ భారతదేశంలోని ఒక కోటి 50 లక్షల సభ్యత్వం తోటి అతిపెద్ద యువజన సంఘంగా ఎదిగిందని తెలియజేశారు.గట్టుప్పల్ మండలంలో కూడా అనేక సమస్యల మీద పోరాటాలు నిర్వహించామని ,మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల



భవనాన్ని తక్షణమే ఎమ్మెల్యే గారు చొరవ తీసుకొని భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మండలం అభివృద్ధిని ఎమ్మెల్యే గారు గాలికి వదిలేశారని అన్నారు. తాగునీటి,సాగునీటి సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర సమరయోధులు, మహనీయుల జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ఉత్సవాలుగా నిర్వహిస్తూ విద్యార్థులకు బహుముఖ పోటీలను మరియు యువతను క్రీడా పోటీలలో పాల్గొనే విధంగా ఉత్తేజపరుస్తూ వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఈ మహాసభలు వచ్చే మూడు సంవత్సరాలు జిల్లాలోని స్థానిక, ప్రజా, యువజన సమస్యల మీద, అందరికీ విద్యా, వైద్యం ,ఉపాధి అవకాశాలు అందరికీ అందేలా మా యొక్క పోరాటాలు ఉంటాయని ఆ దిశగా భవిష్యత్తు కార్యాచరణ ఈ మహాసభల్లో రూపుదిద్దుతామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు టేకుమట్ల కృష్ణ, పసుపుల ఏడుకొండలు, సిఐటియు మండల కన్వీనర్ కర్నాటి సుధాకర్, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మలిగే శివ, రైతు సంఘం మండల అధ్యక్షులు ముసుకు బుచ్చిరెడ్డి, నాయకులు చరణ్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుక

దేవరకొండ, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): శ్రీ సత్య సాయి 100వ జన్మదిన వేడుకను కొండమల్లేపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సత్యసాయి ఆధ్యాత్మిక సేవ ఆశ్రమం ధర్మక్షేత్రంలో శ్రీ సత్య సాయి 100వ జన్మదిన వేడుకను ఆశ్రమ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి పరివార్ వారిచే సాయి గాయత్రీ మహా యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి మహిమలను, గొప్పతనాన్ని, సేవా గుణాన్ని మననం చేసుకుంటూ గొప్పగ పొగడారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని ఏర్పరచుకొని సన్మార్గంలో నడవాలని సూచించారు.ట్రస్టులో వేద పాఠశాలను నిర్వహిస్తూ పేద విద్యార్థులకు వేదాన్ని నేర్పించడం శుభ పరిణామం అన్నారు. అనంతరం వచ్చినటువంటి శ్రీ సత్య సాయి



భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ, అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సముద్రాల



జ్ఞానేశ్వర్,సముద్రాల ధనయ్య, మురళి, రాచమల్ల నరసింహ, బ్రహ్మానంద రెడ్డి, వింజమూరు చంద్రమౌళి, ఏరుకొండ రాము, నూతనగంటి జగన్,అలుగుబెల్లి నాగార్జున రెడ్డి,శ్రీ లక్ష్మీ మహారాజ్ వేద పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## అన్న మెమోరియల్ ఇన్నోటివ్ హైస్కూల్‌లో గ్రీన్ డే

**-అన్నా మెమోరియల్ హై స్కూల్ చైర్మన్ చిన్నపరెడ్డి**

చౌటుప్పల్, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్న మెమోరియల్ ఇన్నోటివ్ హైస్కూల్ నందు బుధవారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రీన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నా మెమోరియల్ హై స్కూల్ చైర్మన్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిగా మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రీన్ డే సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ సునీత మేడం రాణి మేడం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మెటీరియల్ బుక్స్ అందజేత

గట్టుప్పల, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): ఘట్టుప్పల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూత్ ఫర్ సేవ సంస్థ ఆధ్వర్యంలో (NMMS) నేషనల్ మీన్స్ కంమెరిట్ స్కాలర్‌షిప్ మెటీరియల్‌ను బుధవారం పాఠశాల గ్రంథాలయానికి అందజేశారు. విద్యార్థులకు ఇలాంటి విద్య బుక్స్ మెటీరియల్స్ ఉపయోకరమని యూత్ ఫర్ సేవ సంస్థ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అమృత దేవి సామాజిక వేత్త కర్నాటి శ్రీహరి, సేవా కార్యకర్త గుర్రం ప్రదీప్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

దేవరకొండ, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): బుధవారం చందంపేట మండలంలోని గాగిల్లాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ క్రీ శే.. పెద్దిరెడ్డి జంగారెడ్డి దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి అనంతరం



వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పీసీసీ సభ్యులు & పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, ఇప్ప తిరుపతి రెడ్డి, నారాయణరెడ్డి, ప్రతాపరెడ్డి, వెంకటరెడ్డి, మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కోరుట్ల వెంకన్న, దేవోజీ, రెడ్డి అంజి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

**- ఎస్ఐ ఎం.సంజీవరెడ్డి**

గట్టుప్పల, నవంబర్ 12(వార్త వేదిక సూర్య): శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్ఐ ఎం.సంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పలు కేసులకు సంబంధించి 34.కేసులు నమోదు అయినట్టు ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పోలీసు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎస్ఐ.సంజీవ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శాంతి భద్రతలకు విషయంలో ఎటువంటి ఆటంకం కలిగించకూడదని అన్నారూ బెల్టు షాపుల్లో మద్యం అమ్మితే చర్యలు తీసుకుంటామని బహిరంగంగా ఎవరు మద్యం సేవించకూడదని యువత డ్రగ్స్ మత్తు



పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మైనర్‌లు వాహనాలు నడపరదని అన్నారు. ప్రజా రవాణాకు ఇబ్బందులు కలగకుండా రోడ్ల పై వాహనాలు పార్కింగ్ చేయకూడదని తెలిపారు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పలు ప్రాంతాల్లో దొంగతనాలు జరుగుతున్న ఒదున ఇండ్లలో ఎవరి లేని సమయంలో చోరీలకు పాల్పడుతున్న గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# జడేజా, శాంసన్ ట్రేడ్‌కు బ్రేకులు వేసిన ఐపీఎల్ రూల్





ఐపీఎల్ 2026 రిటెన్షన్ దగ్గర పడుతున్న నేపథ్యంలో, మినీ వేలానికి ముందు తమ స్క్వాడ్‌లలో మార్పులు చేయడానికి ఫ్రాంచైజీలు ఇప్పటికే ట్రేడ్ చర్చల్లో ఉన్నాయి. నవంబర్ 15 రిటెన్షన్‌లకు చివరి రోజు కావడంతో, బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ట్రేడ్ నియమాలను అర్థం చేసుకోవడం చాలా కీలకం. ఈ వ్యవస్థ జట్లను ఫ్రాంచైజీల మధ్య ఆటగాళ్లను ట్రేడ్ చేయడానికి అనుమతిస్తుంది. అయితే నిష్పాక్షికత, ఆటగాడి సమ్మతి, ఆర్థిక పారదర్శకతను ఇది నిర్ధారిస్తుంది. ఫ్రాంచైజీలు తాము ఆసక్తి ఉన్న ఆటగాళ్లపై వివిధ ఫ్రాంచైజీలతో చర్చలలో పాల్గొనడానికి స్వేచ్ఛగా ఉన్నప్పటికీ, ఆటగాడి సమ్మతి తప్పనిసరి. ఉదాహరణకు, ఒక ట్రేడ్ డీల్‌లో సంజు శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరడానికి వీలవుతుంటే, రవీంద్ర జడేజా రాజస్థాన్ రాయల్స్‌లో చేరడానికి ఇష్టపడకపోతే, అతన్ని బలవంతం చేయలేరు. 2026 ట్రేడ్ ఫ్రేమ్‌వర్క్, ఇందులో పాలుపంచుకునే అన్ని పార్టీలకు సమానంగా ఉంటుంది. విదేశీ ఆటగాళ్లకు ఏదైనా ట్రేడ్‌కు ముందు వారి స్వదేశీ బోర్డుల నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ (NOC) అవసరం. ఫిట్‌నెస్, ఫీజు సమ్మతి: ఆటగాళ్లు వైద్యపరంగా ఫిట్‌గా ఉండాలి. ట్రేడ్ ఆమోదించడానికి ముందు రెండు ఫ్రాంచైజీలు అన్ని లీగ్ ఫీజులను పరిష్కరించాలి. అధికారిక ట్రేడింగ్ విండోలో జట్లు అపరిమిత ట్రేడ్‌లను చేయవచ్చు.

BCCI పర్యవేక్షణ: బోర్డు ఖరారైన అన్ని ట్రేడ్‌లను నిర్ధారిస్తుంది, ప్రకటిస్తుంది, పారదర్శకతను నిర్వహిస్తుంది. ఒక సీజన్‌కు ఒక ట్రేడ్: ఒక ఆటగాడిని ఒక నిర్దిష్ట సీజన్‌లో ఒక్కసారి మాత్రమే ట్రేడ్ చేయవచ్చు. ట్రేడ్ విండో కాలపరిమితి: ట్రేడ్ విండో ఐపీఎల్ సీజన్ ముగిసిన వెంటనే తెరుచుకుంటుంది. వేలానికి ఒక వారం ముందు వరకు కొనసాగుతుంది. ఆటగాడు అధికారిక సమ్మతి పత్రంపై సంతకం చేయకుండా ట్రేడ్ జరగదు. అమ్ముతున్న, కొనుగోలు చేస్తున్న ఫ్రాంచైజీలు ట్రేడ్‌కు, దాని నిబంధనలకు పరస్పరం అంగీకరించాలి. ప్రతి ట్రేడ్‌కు అది చెల్లుబాటు కావడానికి ముందు బీసీసీఐ అధికారిక ఆమోదం అవసరం. కొనుగోలు చేసే ఫ్రాంచైజీ మొదట మరొక జట్టు నుంచి ఆటగాడి కోసం బీసీసీఐకి 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్' పంపుతుంది. ఆ తర్వాత బీసీసీఐ ఆటగాడి ప్రస్తుత ఫ్రాంచైజీకి తెలియజేస్తుంది. దానికి స్పందించడానికి 48 గంటల సమయం ఉంటుంది. అంగీకరించినట్లయితే, ఆటగాడికి సమ్మతి పత్రం పంపబడుతుంది. ఒకసారి సంతకం చేసి, బీసీసీఐ కి సమర్పించిన తర్వాత, ట్రేడ్ చర్చలు అధికారికంగా ప్రారంభమవుతాయి. కొత్త జట్టు అధిక జీతం ఆఫర్ చేస్తే, అదనపు మొత్తం ఆటగాడు, అమ్ముతున్న ఫ్రాంచైజీ మధ్య విభజించబడుతుంది.

జీతం కోత ఉంటే, ఆటగాడు రాతపూర్వకంగా అంగీకరించాలి. బీసీసీఐ ఆమోదం అవసరం. మొత్తం లీగ్ ఫీజును సమయానికి చెల్లించాలి. పెండింగ్‌లో ఉన్న ఏవైనా మొత్తాలు ట్రేడ్‌ను నిరోధించవచ్చు.

నిబంధనల ఉల్లంఘనలు, ఆసక్తి వైరుధ్యాలు లేదా అక్రమాలను కనుగొంటే బీసీసీఐ ట్రేడ్‌లను రద్దు చేయవచ్చు లేదా తిరస్కరించవచ్చు.

వేలం సమతుల్యతను కొనసాగించడానికి ప్రతి ట్రేడ్ తర్వాత ఫ్రాంచైజీ పర్స్ విలువ దానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడుతుంది.



## చిన్నస్వామి స్టేడియంలో
# మ్యాచ్‌లు లేనట్లేనా!

2026 ఐపీఎల్ ప్రారంభానికి ఐదు నెలల సమయం ఉన్నా, రోజుకో కొత్త వార్త బయటకు వస్తోంది. ఇన్ని రోజులు ఆటగాళ్ల రిటెన్షన్, ట్రేడింగ్ గురించి వార్తలు రాగా తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హోం గ్రౌండ్ మ్యాచ్?లకు సంబంధించి ఓ ప్రచారం జరుగుతోంది. వచ్చే సీజన్?లో ఆర్సీబీ తమ హోం గ్రౌండ్? మ్యాచ్?లను బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆడడానికి అనుమతి లభించకపోవచ్చని సమాచారం.ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా, 2025 జూన్? 04న బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 10 మంది మృతి చెందారు. దీంతో స్టేడియం సామర్థ్యం, ప్రేక్షకుల భద్రతపై అనేక అనమానాలు తలెత్తాయి. అప్పట్నుంచి చిన్నస్వామిలో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఒక్కటి కూడా నిర్వహించలేదు. అంతేకాకుండా వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌లోనూ చిన్నస్వామి స్టేడియాన్ని పరిగణలోకి తీసుకోలేదు.దీంతో ఐపీఎల్ నిర్వాహకులు కూడా వచ్చే సీజన్‌కు చిన్నస్వామిలో మ్యాచ్‌లు నిర్వహించేందుకు అనుమతి నిరాకరించారని తెలుస్తోంది. ఐపీఎల్ అనగానే ప్రతీ మ్యాచ్‌కూ స్టేడియం హౌస్‌ఫుల్ అవుతుంది. అందుకే ప్రేక్షకుల భద్రతా దృష్ట్యా నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉందట. దీంతో ఆర్సీబీ తమ హోం గ్రౌండ్ మ్యాచ్‌లను వేరే స్టేడియానికి షిఫ్ట్ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.వచ్చే సీజన్‌లో ఆర్సీబీ హోం గ్రౌండ్ మ్యాచ్‌లన్నీ పుణె స్టేడియంలో ఆడే ఛాన్స్ ఉంది. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీల మధ్య చర్చలు జరిగాయి. ఈ మేరకు ఎమ్‌సీఏ సెక్రటరీ కమలేశ్ పిసల్ దీనిపై స్పష్టతనిచ్చారు. అయితే డిసెంబర్‌లో జరగనున్న మినీ వేలం తర్వాతే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన మీడియాతో తెలిపారు.'ఈ విషయం ప్రస్తుతానికి చర్చల దశలోనే ఉంది, ఇంకా కన్ఫార్మ్ కాలేదు. గత సీజన్‌లో తొక్కిసలాట కారణంగా కర్ణాటకలో ఆర్సీబీకి అనుమతి నిరాకరించే ఛాన్స్ ఉంది.

అందుకే వాళ్లు ఒక స్టేడియం కోసం వెతుకుతున్నారు. ఈ క్రమంలోనే పుణె స్టేడియంలో హోం గ్రౌండ్ మ్యాచ్‌లు నిర్వహించుకునేలా మేం వాళ్లకు ఈ ఆఫర్ ఇచ్చాము. వాళ్లు ఇతర స్టేడియాలను కూడా చూస్తున్నారు. ఇంకా ఏదీ ఫైనలైజ్ కాలేదు. దీనిపై మినీ వేలం ముగిసిన తర్వాతే స్పష్టత వస్తుంది. అయితే అంతా అనుకున్నట్లు జరిగితే, పుణె స్టేడియం ఆర్సీబీ హోం మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వడం దాదాపు ఖాయమవుతుంది' అని పిసల్ మీడియాకు వెల్లడించారు. ఇది ఆర్సీబీ ఫ్యాన్స్‌ను నిరాశ పర్చే వార్త. ఐపీఎల్‌లో అత్యంత ఎక్కువ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో ఆర్సీబీ ఒకటి. అక్కడి ఫ్యాన్స్ అంతా ఆర్సీబీ హోం మ్యాచ్‌లకు వేల సంఖ్యలో చిన్నస్వామి స్టేడియానికి వచ్చి ఎంకరేజ్ చేస్తుంటారు. ఒకరకంగా ఆర్సీబీకీ కూడా సొంత అభిమానులే బలం. కానీ ఇప్పుడు పుణెకు మ్యాచ్‌లు షిఫ్ట్ అయితే మాత్రం కర్ణాటకలో ఉన్న లోకల్ అభిమానులు మాత్రం నిరాశ చెందడం పక్కా!

## నితీష్ స్థానంలో జురెల్ బరిలోకి
### టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే

సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరగనున్న రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమవుతోంది.కోల్‌కతా వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్ట్‌లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2025-27 సైకిల్‌లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్‌లో విజయమే లక్ష్యంగా ఇరు జట్లు సన్నదమవుతున్నాయి. ఈ సిరీస్‌లో గెలిచిన జట్లకు డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు మెరుగవనున్నాయి. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఇంగ్లండ్ పర్యటనలో గాయపడిన వైస్ కెప్టెప్ రిషభ్ పంత్ ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. దాంతో తుది జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రిషభ్



పంత్ గౌర్హాజరీలో ధ్రువ్ జురెల్ మెరుగ్గా రాణించాడు. వెస్టిండీస్‌తో సెంచరీ చేయడంతో పాటు సౌతాఫ్రికా-ఏతో రెండో అనధికార టెస్ట్‌ల్లో రెండు శతకాలు నమోదు చేశాడు. ప్రస్తుతం ధ్రువ్ జురెల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. తుది జట్టులోకి తీసుకోవాలని ఫ్యాన్స్‌తో పాటు మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇద్దరు వికెట్ కీపర్లతో బరిలోకి దిగితే తుది జట్టులో నుంచి ఎవర్ని తప్పించాలనేది చర్చనీయాంశంగా మారింది. సాయి సుదర్శన్‌ను పక్కన పెట్టాలనే డిమాండ్ వ్యక్తమైంది. కానీ టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే మాత్రం నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో ధ్రువ్ జురెల్ బరిలోకి దిగుతాడని హింట్ ఇచ్చాడు. తొలి టెస్ట్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన డస్కాటే.. నితీష్ కుమార్ రెడ్డి తొలి టెస్ట్ ఆడే అవకాశం లేదన్నాడు. 'నితీష్ కుమార్ రెడ్డి విషయంలో మా వైఖరి మారలేదు. ఆస్ట్రేలియా పర్యటనలో అతనికి అవకాశం దక్కలేదు. కానీ సౌతాఫ్రికాతో సిరీస్ నేపథ్యంలో నెలకొన్న పోటీ కారణంగా అతనికి తుది జట్టులో ఆడే అవకాశం దక్కదని నేను భావిస్తున్నాను. బ్యాటింగ్ డెప్త్, స్పెషలిస్ట్ బౌలర్లతో జట్టును సమతూకంగా ఉంచుకోవడం కీలకం. కేవలం ఒక ఆల్‌రౌండర్ కోసం స్పెషలిస్ట్ ప్లేయర్‌ను పక్కనపెట్టాలని మేం అనుకోవడం లేదు. ధ్రువ్ జురెల్‌ను తుది జట్టులో ఆడుతాడు. అతను సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్ ఇద్దరూ బరిలోకి దిగుతారు. ఈ ఇద్దరిలో ఒకరు లేకపోయినా నేను ఆశ్చర్యపోతాను.'అని ర్యాన్ టెన్ డస్కాటే చెప్పుకొచ్చాడు.



# గుజరాత్ టీంలో 9మందికి వీడ్కోలు!

2025 సీజన్‌లో పాయింట్ల పట్టికలో మూడవ స్థానంలో నిలిచి ప్లేఆఫ్‌లకు చేరుకున్న గుజరాత్ టైటాన్స్ జట్టు.. ఐపీఎల్ 2026 వేలానికి ముందు అంటే నవంబర్ 15న జగరబోయే రిటెన్షన్‌కు సిద్ధమైంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, రషీద్ ఖాన్ జట్టుకు ప్రధానాంశంగా ఉంటారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, తమ పర్స్ బ్యాలెన్స్‌ను నిర్వహిస్తూనే, జట్టును మరింత బలోపేతం చేయడానికి GT కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పలు ట్రేడ్ పుకార్లు, కొందరు ఆశించినంతగా రాణించని ఆటగాళ్లపై దృష్టి సారించినందున, మినీ-వేలానికి ముందు ఫ్రాంచైజీ కొన్ని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 2025లో 15 మ్యాచ్‌లలో 50 సగటు, 155.88 స్ట్రైక్ రేట్‌తో 650 పరుగులు చేసి జట్టుకు గుండెకాయలా నిలిచాడు. అతనితో పాటు, సాయి సుదర్శన్ స్థిరమైన ఫామ్, రషీద్ ఖాన్ మ్యాచ్ విన్నింగ్ స్పెల్స్ గుజరాత్ ప్రణాళికల్లో కీలకం. నమ్మదగిన బౌలర్లు మొహమ్మద్ సిరాజ్, కగిసో రబాడాలను కూడా రిటైన్ చేసుకునే అవకాశం ఉందని నివేదికలు సూచిస్తున్నాయి. తద్వారా జీటీ తమ వేలం వ్యూహంలో దేశీయ-విదేశీ ఆటగాళ్ల సమతుల్య మిశ్రమాన్ని కాపాడుకోవాలని చూస్తోంది. గుజరాత్ టైటాన్స్‌కు సంబంధించి ట్రేడ్ విండోలో అనేక చర్చలు జరిగాయి. తమిళనాడు ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను తిరిగి సొంతగడ్డకు తీసుకురావాలని చెన్నై సూపర్ కింగ్స్ ( తీవ్ర ఆసక్తి చూపినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే, ప్లేయర్ స్వాప్, ఆల్-క్యాష్ డీల్‌తో సహా చెన్నై నుంచి వచ్చిన అనేక ఆఫర్‌లను గుజరాత్ తిరస్కరించినట్లు సమాచారం. ప్రస్తుతానికి, సుందర్ గుజరాత్ జట్టులో ముఖ్యమైన భాగంగానే ఉన్నాడు.

గుజరాత్ టైటాన్స్ రిటైన్ చేసుకోబోయే, రిలీజ్ చేసే అవకాశం ఉన్న ఆటగాళ్లు (అంచనా)..

గుజరాత్ టైటాన్స్ ప్రాబబుల్ రిటైన్డ్ ప్లేయర్స్: శుభమాన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్ , రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, మొహమ్మద్. అర్షద్ ఖాన్, సాయి కిషోర్, షారుఖ్ ఖాన్, కగిసో రబడా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుతార్, ఇషాంత్ శర్మ, రాహుల్ తెవాటియా, అనుజ్ రావత్, మహిపాల్ లోమ్రోర్.

గుజరాత్ టైటాన్స్ ప్రాబబుల్ రిలీజ్డ్ ప్లేయర్స్: కుసల్ మెండిస్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, దసున్ షనక, గెరాల్డ్ కోయెట్జీ, గుర్నూర్ సింగ్ బ్రార్, కరీం జనత్, కుమార్ కుషాగ్రా, నిశాంత్ సింధు, జయంత్ యాదవ్.

# మరో ఐసీసీ టోర్నీలో ఆడనున్న కోహ్లీ, రోహిత్..



భారత క్రికెట్ అభిమానులకు శుభవార్త! క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ బ్యాటింగ్ ద్వయంగా పేరొందిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ.. 2027 వన్డే ప్రపంచ కప్ తర్వాత కూడా ఒక కీలక ఐసీసీ టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. ఈ ఇద్దరు దిగ్గజాలు కేవలం 2027 వన్డే ప్రపంచ కప్‌ను మాత్రమే లక్ష్యంగా పెట్టుకున్నారని భావిస్తున్న తరుణంలో, వారి కెరీర్ ప్రణాళికలు అంతకు మించి కూడా కొనసాగవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, ఐసీసీ వన్డే సూపర్ లీగ్‌ను పునరుద్ధరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంటే, ఐసీసీ వన్డే సూపర్ లీగ్ ప్రారంభించే అవకాశం ఉంది. ఇదే నిజమైతే, రోహిత్, కోహ్లీలు మరో ఐసీసీ టోర్నీలో పాల్గొనే ఛాన్స్ ఉందన్నమాట. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 50 ఓవర్ల ఫార్మాట్‌పై ఆసక్తిని పునరుద్ధరించడానికి వన్డే సూపర్ లీగ్‌ను తిరిగి ప్రారంభించేందుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఐసీసీ ఇటీవలి త్రైమాసిక సమావేశంలో ఈ ప్రతిపాదన చర్చకు వచ్చింది. 2023 ప్రపంచ కప్ తర్వాత నిలిపివేసిన ఈ లీగ్‌ను తిరిగి ప్రవేశపెట్టే దిశగా ఇది మొదటి అడుగు. ముఖ్యంగా, భారతదేశంలో జరిగిన 2023 ప్రపంచ కప్‌కు క్వాలిఫికేషన్ మార్గంగా ఐసీసీ 2020లో వన్డే సూపర్ లీగ్‌ను ప్రారంభించింది. 12 పూర్తి స్థాయి సభ్యులు, నెదర్లాండ్స్‌తో సహా 13 జట్లతో కూడిన ఈ లీగ్, అంతర్జాతీయ కట్టుబాట్ల కారణంగా కేవలం ఒక సైకిల్ తర్వాత నిలిపివేశారు. వన్డే సూపర్ లీగ్ సమయంలో, ప్రతి జట్టు నాలుగు హోమ్, నాలుగు విదేశీ సిరీస్‌లతో సహా మొత్తం ఎనిమిది మూడు మ్యాచ్‌ల సిరీస్‌లు ఆడాల్సి ఉంటుంది. టాప్ ఏడు జట్లు 2023 ప్రపంచ కప్‌నకు నేరుగా అర్హత సాధించగా, మిగిలిన జట్లు అదనపు క్వాలిఫైయర్స్‌లో పోటీపడతాయి. అయితే, టీ20 క్రికెట్ వృద్ధి, ఫ్రాంచైజీ లీగ్‌ల ఆధిపత్యం పెరగడం వల్ల అంతర్జాతీయ క్యాలెండర్‌లో ఇతర ఫార్మాట్‌లకు తక్కువ స్థానం లభించింది. ఐసీసీ కొత్తగా సూపర్ లీగ్‌ను పునరుద్ధరించాలని యోచిస్తోంది. సవరించిన ఫార్మాట్‌లో, టీ20 టోర్నమెంట్‌లతోపాటుగా విండోలను సర్దుబాటు చేయవచ్చు. ఇది అన్ని దేశాలకు మరింత సమతుల్యమైన ఆట వాతావరణాన్ని అందిస్తుంది. ముఖ్యంగా, పునరుద్ధరించిన ఈ లీగ్‌ను 2031 వన్డే ప్రపంచ కప్‌నకు నేరుగా క్వాలిఫికేషన్ మార్గంగా ఉపయోగించే అవకాశాన్ని కూడా ఐసీసీ పరిశీలిస్తోంది. వన్డే సూపర్ లీగ్‌ను పునరుద్ధరించాలనే ఐసీసీ ప్రతిపాదనలో ఎన్ని జట్లు పాల్గొంటాయనే దానిపై ఇంకా స్పష్టత లేదు. అయితే, ఈ లీగ్ 2028 నుంచి తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఈ చొరవ 50 ఓవర్ల క్రికెట్‌కు పూర్తిగా ప్రత్యామ్నాయం కాకుండా, దానికి బలమైన నిర్మాణాన్ని అందించడం ద్వారా దాని ఔచిత్యాన్ని పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఒక అధికారి తెలిపారు. ఈ చర్చలు జరుగుతున్నప్పటికీ, పాలక మండలి ప్రస్తుతం ప్రపంచ కప్ ఫార్మాట్‌ను 14 జట్లకు మించి విస్తరించడాన్ని పరిశీలించడం లేదు. గత ఎడిషన్లలో కేవలం 10 జట్లు మాత్రమే పాల్గొన్నాయి.రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత్, వన్డే ప్రపంచ కప్ 2023లో రన్నరప్‌గా నిలిచింది. గ్రూప్ దశలో అద్భుతంగా ఆడి, నాకౌట్ దశకు అజేయంగా చేరుకుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను 70 పరుగుల తేడాతో ఓడించింది. అయితే, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పాట్ కమిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా చేతిలో జట్టు ఓటమి పాలైంది. ఈ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి రెండు స్థానాల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ నిలిచారు. కోహ్లీ 11 మ్యాచ్‌లలో 95.62 సగటు, 90.32 స్ట్రైక్ రేట్‌తో 765 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు ఉన్నాయి. అతను 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డును కూడా గెలుచుకున్నాడు. రోహిత్ 11 మ్యాచ్‌లలో 54.27 సగటు, 125.95 స్ట్రైక్ రేట్‌తో 597 పరుగులు చేశాడు. అతని పేరిట ఒక సెంచరీ ఉంది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# 36 ఏళ్ల తరవాత శివ రీ-రిలీజ్

## ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్

నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు.

ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.


# శివలో బాలనటి నేడు యూఎస్‌లో సెటిల్

## ఆనాటి సన్నివేశాన్ని గుర్తు చేసిన ఆర్జీవీ

శివ' సినిమాలోని సైకిల్ ఛేజ్ సీక్వెన్స్ చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. అందులో కనిపించిన బాల నటి సుష్మ ఇప్పుడెలా ఉందో తెలియజేస్తూ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఫొటో పంచుకున్నారు.



యూఎస్‌లో ఏఐ, కాగ్నిటివ్ సైన్స్‌లో రీసెర్చ్ చేస్తుందని తెలిపారు. సుష్మ.. నువ్వు సాహసోపేతమైన సన్నివేశాల్లో నటించావ్. ఆ రిస్కీ షాట్‌తో నువ్వు ఎంతగా భయపడ్డావో ఓ దర్శకుడిగా అప్పుడు నాకు తెలియదు. ఇప్పుడు మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నా. అంగీకరించు అని ఆమెకు విజ్ఞప్తి చేశారు. హీరో అన్నయ్య కూతురిగా నటించింది సుష్మ. ఆ చిన్నారిని కథానాయకుడు ఆస్పత్రికి తీసుకెళుతుండగా విలన్ల గ్యాంగ్ వెంబడిస్తుంది. ఆ ఛేజ్ సీక్వెన్స్‌ను ఎలాంటి డూప్ లేకుండా షూట్ చేసినట్టు నాగార్జున ఇటీవల తెలిపారు. ఆయన హీరోగా ఆర్జీవీ తెరకెక్కించిన ఈ హిట్ మూవీ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈతరం ప్రేక్షకులను అలరించేందుకు ఈనెల 14న మరోసారి బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సుష్మపై పోస్టు పెట్టారు.



# నలిగిపోక తప్పదు

## మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం

ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిల్లై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.

# ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!



# ఓటీటీకి 100 కోట్ల సినిమా..

ప్రేమకథలకు యూత్ ఆడియన్స్ సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. ప్రేమకథలో ఫీల్ ఉండాలే గానీ, వాళ్లు ఆ కంటెంట్ కి కటౌట్ పెట్టేస్తారు. వందల కోట్ల వసూళ్లను ముట్టజెప్పేస్తారు. అలాంటి సినిమాల జాబితాలోనే 'డ్యూడ్' కూడా చేరిపోయింది. ప్రదీప్ రంగనాథన్ .. మమిత బైజు జంటగా నటించిన ఈ సినిమా, అక్టోబర్ 17వ తేదీన థియేటర్లకు వచ్చింది. 35 కోట్లతో నిర్మించిన ఈ సినిమా, చాలా తేలికగా 100 కోట్లను వసూలు చేసి పెట్టింది.



కీర్తీశ్వరన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను, కొత్త కోణంలో ఆవిష్కరించారు. కథలోని కొత్త పాయింట్ యూత్ కి ఎక్కేసింది. అలాంటి ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి రావడానికి సిద్ధమవుతోంది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను 'నెట్ ఫ్లిక్స్'వారు దక్కించుకున్నారు. ఈ సినిమాను ఈ నెల 14వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన చేస్తూ పోస్టర్ ను కూడా వదిలారు.

హీరో తన మేనమామ కూతురును ప్రేమిస్తాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆమె మనసులో మరొకరు ఉన్నారని తెలుసుకుంటాడు. వేరే కులానికి చెందిన వ్యక్తితో పెళ్లికి తన మేనమామ ఒప్పుకోడనే విషయం అతనికి తెలుసు. అప్పుడు అతను ఏం చేస్తాడు? ఫలితంగా ఎదురయ్యే పరిణామాలు ఎలా ఉంటాయి? అనేది కథ. ఐదు భాషల్లో ఓటీటీకి వస్తున్న ఈ సినిమాకి, ఈ వైపు నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందనేది చూడాలి.



# నాని ప్యారడైజ్ కోసం భారీ సెట్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని దసరా డైరెక్టర్‌తో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన నాని లుక్‌తోపాటు మోహన్ బాబు పోస్టర్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్ పోషిస్తోంది. సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో నాని తల్లిగా కనిపించనుంది. కాగా ది ప్యారడైజ్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఇప్పుడొక ఆసక్తికర వార్త నాని అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ విషయమేంటంటే ది ప్యారడైజ్ కోసం హైదరాబాద్‌లో ఏకంగా రూ. 7.5 కోట్లతో హౌస్ సెట్ వేస్తున్నారట. ఫలక్‌నుమా ప్యాలెస్‌ను గుర్తుకుతెచ్చేలా ఉండబోతున్న ఈ ఇంటిని అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్మిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ వార్తతో నాని టీం ఈ సారి ఏదో పెద్ద ప్లానే వేసిందని తెగ చర్చించుకుంటున్నారు. ఇక డిసెంబర్ చివరికల్లా లేదా జనవరి మొదట్లో ఈ మూవీ నుంచి మరో గ్లింప్స్ లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. మరి దీనిపై రాబోయే రోజుల్లో మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఈ మూవీలో కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో రిపీట్ అవడం, మరోవైపు జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత నాని-అనిరుధ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ది ప్యారడైజ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి ఫ్రెంచ్ అవార్డు

భారత సినీ రంగానికి మరో గర్వకారణం. ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రదానం చేసే అత్యున్నత సత్కారం 'చెవాలియర్' కు ఆయనను ఎంపిక చేసింది. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్ కార్యాలయంలో గురువారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తోట తరణికి అభినందనలు తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో అద్భుతమైన సెట్ డిజైన్‌లతో మాయ చూపించారు.



'నాయకుడు', 'ఇంద్ర', 'దసరథి', 'జనతా గ్యారేజ్', 'తలపతి' వంటి సినిమాల్లో ఆయన సృష్టించిన సెట్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి తోట తరణి గారు, అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక ఆయనకు ఇప్పటికే మూడు నేషనల్ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు లభించాయి. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో 'చెవాలియర్' అవార్డు పొందడం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. సినీ, కళా రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవం అందజేస్తున్నట్లు ఫ్రెంచ్ అధికారులు తెలిపారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**